# నేతలకు ఫోన్ కాల్స్ దడ

**వాట్సాప్ కాల్స్ మాట్లాడటానికే మొగ్గు**

**ఎక్కడినుంచి ఎవరు రికార్డు చేస్తారోనన్న భయం**

**ఎవరితోనూ సంతృప్తిగా మాట్లాడలేకపోతున్న నేతలు**



హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త: ఎన్నికల వేల నాయకులును సెల్‌ఫోన్‌లు భయపెడుతుంది. ఎవరు ఏమీ రికార్డు చేస్తారో ..దాన్ని ఎవరికి పంపిస్తారో ..ఏ సోషల్‌మీడియాలో పెట్టి వైరల్ చేస్తారోనని భయం పట్టుకుంది. ఏమీ మాట్లాడలన్నా ..చుట్టూ చూసుకున్నాకే నోటినుంచి మాట బయటపెడుతున్నారు. ఇటీవల నగరంలోని ఓపార్టీ ప్రధాన నాయకుడు ఓసంఘం సమావేశంలో తనప్రసంగంలో తమపార్టీకి ఓటేయాలని కాకుండా ప్రత్యర్థి పార్టీ గుర్తును పలికాడు. దీన్ని రికార్డు చేసిన వీడియోను వ్యతిరేక పార్టీ అభ్యర్థి అనుచరలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. ఇదే సమయంలో ఓపార్టీ అభ్యర్థి బస్తీలోని ఓవృద్ధుడికి డబ్బులిచ్చింది ఫోన్‌లో రికార్డు చేసి అప్పుడే ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. ఇలా వీడియో, ఆడియోలు రికార్డు చేసి వైరల్ చేస్తున్నారు. ఇలా అన్నిపార్టీల అభ్యర్థుల అనుచరులు, హోటళ్లు, ప్రధాన రహదారుల వెంట, బస్తీలు, కాలనీల్లో తిరుగుతూ ఏపార్టీ పరిస్థితి ఎలా ఉందని అడుతున్నారు. ఎదుటి వ్యక్తి చెప్పింది రికార్డు చేసి ,తమ నాయకుడి గూర్చి ఎవరేమి అనుకుంటున్నారో వినిపిస్తున్నారు. ఇటీవల ఓకాలనీలో మనవాడే కదా అని ఉన్నది ఉన్నట్లు చెప్పినవారికి ఓరోజు సదరు అభ్యర్థి ఎదురుపడ్డాడు. "ఏం సంగతి నేను ఓడిపోతానని కాలనీలో ప్రచారం చేస్తున్నావట ..నీకు తెలుసా నాబలం,బలగం గురించి అనడంతో మాట్లాడిన వ్యక్తికి చెమటలు పట్టాయి. దీంతో వాస్తవం చెప్పడానికి తటస్తులు,మేధావులు భయపడుతున్నారు.

**వాట్సాప్‌కాల్‌కు ప్రాధాన్యం..** స్మార్ట్‌ఫోన్ కాల్స్ చేయకుండా ఈమధ్య కాలంలో నేతలు ఎక్కువగా వాట్సాప్ కాల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈకాల్స్‌ను రికార్డు చేసే అవకాశం ఉండదు. ఏంమాట్లాడినా బయటకు వచ్చే అవకాశం ఉండదు. దీంతో ప్రజాప్రతినిధులతోపాటు రాజకీయ నేతలు సైతం వాట్సాప్ కాల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. అది కూడా నేతల అనుచరుల కాల్‌ను మాత్రమే లిప్ట్ చేస్తుండటం గమనార్హం.

**అభివృద్ధిపై ఎఫెక్ట్..** నియోజకవర్గ సమస్యలతో పాటు ప్రజాసమస్యలను చెప్పుకునేందుకు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నేతలు ఫోన్‌కాల్స్ ఎత్తకపోవడంతో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు. ప్రజలు నేరుగా నేతలు, ప్రజాప్రతినిధులు కలిసేందుకు ఎలా కలువాలో తెలియక ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో అభివృద్ధిసైతం కుంటుపడుతుందన్న ఆరోపణలున్నాయి.

**చేతిలో శత్రువు..** సెల్‌ఫోన్ చేతిలో ఉన్నశత్రువుగానే మారిందని కొంతమంది నేతలు వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం. ఇప్పటికే అధికార పార్టీ ఎమ్మెల్యేలు అధిష్టానంతో చీవాట్లు తిన్నారట. అప్పటి నుంచి అంతా వాట్సాప్ కాల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. తమ రాజకీయ భవిష్యతనకు ఆటంబాంబులా మారిందని ఆందోళన పడుతున్నారు. ఒకప్పుడు గంటలు గంటలు మాట్లాడినవారు సైతం ..సరే ..సరే చూద్దాం చేద్దాం అంటూ పొడిపొడి మాటలతో సరిపెట్టేస్తున్నారు. మొత్తానికి ఫోన్ కాల్ నేతలకు ముచ్చెమటలు పట్టిస్తోంది.

# కారు గుర్తుకు ఓటేయండి.. సంక్షేమ సర్కారును కొనసాగించండి

**రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్.. శంషాబాద్‌లో జరిగిన రోడ్‌షోలకు విశేష స్పందన**



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరిగిన భారీ రోడ్‌షో పాల్గొన్న బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : కారు గుర్తుకు ఓటేయండి... సంక్షేమ సర్కారును కొనసాగించడి అని రాజేంద్రనగర్ బిరఎస్ అభ్యర్థి టి.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం శంషాబాద్‌లో జరిగిన భారీ రోడ్‌షోలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. మహిళలు మంగళ హారతులివ్వగా, యువకులు భారీ గజమాలలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనతి కాలంలోనే తెలంగాణను అభివృద్ధిలో దేశానికే తలమానికంగా మార్చారన్నారు. కరువు ప్రాంతంగా ఉన్న తెలంగాణలో భారీ ప్రాజెక్టులు నిర్మించి, కోటిన్నర ఎకరాలలో వరి ధాన్యంను పండింప చేస్తున్నారు. పంజాబ్ రాష్ట్రం కంటే ఎక్కువగా తెలంగాణలో వరి ధాన్యంను పండించడం జరుగుతుందన్నారు. కేసీఆర్ దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణను అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. వ్యవసాయం దండగ అని అరబ్ దేశాలకు వలస వెళ్లే అన్నదాతలు ఇప్పుడు గ్రామాలకు వచ్చి, వ్యవసాయం చేసుకొని పచ్చ బడుతున్నారన్నారు. రైతులు, కార్మికులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, కర్షకులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలంటే ప్రజలంతా కారు గుర్తుపై ఓట్లు గుద్దాలని ప్రకాశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. వేల కోట్ల రూపాయలను, ప్రణాలిక బద్ధంగా ఖర్చు చేసి, గత 15.సంవత్సరాలలో కుగ్రామాలున్న రాజేంద్రనగర్ నియోజకవర్గంను హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి చేశామన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయ నిధి, కేసీఆర్ కిట్లు, రైతు భీమా, రైతు బంధు వంటి సంక్షేమ పతకాలు అందేలా చూస్తున్నానని తెలిపారు. నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికి, వారెదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నానని వివరించారు. చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తున్నా, అంధులుగా మారిన కొందరు ప్రతిపక్ష నాయకులు ఏమి అభివృద్ధి జరుగలేదంటుండడం హాస్యస్పందంగా ఉందన్నారు. మట్టి రోడ్లు, గోతులమయమైన రోడ్లు, సింగిల్ రోడ్లు మాయమై సీసీ రోడ్లు, రెండులైన్లు, నాలుగు లైన్ల రోడ్లు నా హయాంలోనే వేయించడం జరిగిందన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో పోటాపోటీగా ప్రచారాలు

గత పదేళ్ళలో చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని బిఆర్ఎస్ ధీమా

ఆరుగ్యారంటీల పథకాలే విజయాన్ని చేరుస్తాయని కాంగ్రెస్ అభ్యర్థి బండి భరోసా

కూకట్‌పల్లిలో బలంగా ఉన్న బిజెపి అండతో ప్రజల్లోకి జనసేన..



**బిఆర్ఎస్ మాధవరం కృష్ణారావు**



**కాంగ్రెస్ బండి రమేష్**



**బిజెపి, జనసేన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కూకట్‌పల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ముగ్గురు ప్రధాన అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. స్థానికులతో పాటు స్థానికేతరులు అధిక సంఖ్యలో ఉన్న ఇక్కడి నియోజకవర్గంలో ఈసారి ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారనే విషయంలో ఉభయ రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిడిపి నుండి పోటీ చేసిన మాధవరం కృష్ణారావు స్థానికుడైన టిఆర్ఎస్ అభ్యర్థి గొట్టిముక్కల పద్మారావుపై 41వేల పై చిలుకు మెజార్టీతో గెలుపొందగా, 2018లో మరోసారి టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన కృష్ణారావు స్థానికేతరులైన టిడిపి అభ్యర్థి నందమూరి సుహాసినిపై 43వేల పైచిలుకు మెజార్టీని సాధించారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీలలో కాంగ్రెస్, బిజెపి బలపరిచిన జనసేన పార్టీ నుండి ఇద్దరు స్థానికేతరులు పోటీ చేస్తుండగా బిఆర్ఎస్ పార్టీ నుండి కృష్ణారావు మరోసారి బరిలో నిలిచారు. దీంతో స్థానికంగా త్రిముఖ పోటీ నెలకొందని చెప్పవచ్చు. ఈ పోటీలో విజయం ఎవరిని వరిస్తుందో అనేదానిపై ఆసక్తి నెలకొంది. కాగా గత పదేళ్ళుగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజలకు నిరంతరం ఆందుబాటులో ఉండడం మాధవరం కృష్ణారావుకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. తాను చేసిన అభివృద్ధి తన విజయానికి బాటలు వేస్తాయని మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించాలన్న లక్ష్యంతో పావులు కదుపుతున్నాడు. స్థానికులతో పాటు స్థానికేతరులను సైతం సమాన దృష్టితో చూసి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవడం వంటి అంశాల్లో మాధవరం పట్ల సానుకూల పరిణామాలు ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.

**6 గ్యారంటీల పథకాలతో పాటుగా సెటిలర్స్ ఓట్లే బలంగా కాంగ్రెస్ ధీమా..**

కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో సంబంధంలేని బండి రమేష్ కాంగ్రెస్ టికెట్‌తో కూకట్‌పల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిగా తిష్టవేసి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. చివరి నిమిషంలో కమ్మ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మొగ్గు చూపడంతో టికెట్‌తో దిగిన బండి రమేష్ కమ్మ సామాజిక వర్గంతో స్థానికేతర్ల ఓట్లపైనే ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నాన్ని ముమ్మరం చేశారు. ప్రచారంలో ప్రధానంగా బిఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు, స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు, ఆరోపణలతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపుతూ వస్తున్నారు. కూకట్‌పల్లిలో టిడిపి పోటీలో లేకపోవడంతో ఆ పార్టీ సాను భూతిపరుల మద్దతును కూడగట్టే ప్రయత్నంలో ఉంటూ వారందరూ ఆదరిస్తారన్న గట్టి విశ్వాసంతో ఉన్నారు.

**బిజెపి సీనియర్ నేతల, స్థానికేతురుల ఓట్ల నమ్మకంతో ప్రజల్లోకి జనసేన అభ్యర్థి..**

బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలపై పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల అండదండలతో పాటు స్థానికేతరులు సైతం తనకు మద్దతు తెలుపుతారని ఆశతో ఉన్నాడు. కాపు వర్గానికి చెందిన ప్రేమ్‌కుమార్ నియోజకవర్గంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు తనకు పడతాయిన ఇది తనకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మొదటిసారి జనసేన పార్టీ కూకట్‌పల్లిలో బరిలోకి దిగడం ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. జనసేన పార్టీకి కూకట్‌పల్లిలో పెద్ద సంస్థాగత నిర్మాణం లేకపోయినప్పటికీ ఆ పార్టీ తన మిత్రపక్షమైన బిజెపిని, నియోజకవర్గంలో కాపువర్గంతో పాటు సెటిలర్స్ ఓటు బ్యాంకు బలంగా నమ్ముకుని ఆ పార్టీ బరిలోకి దిగింది.

# మరోసారి మోసం చేయాలనుకుంటున్న కాంగ్రెస్ గారడీలు నమ్మొద్దు

**ఎమ్మెల్యే మాధవరం**

కూకట్‌పల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త : మాయమాటలు చెప్పి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ గారడీ మాటలు నమ్మవద్దని బిఆర్ఎస్ అభ్యర్థి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం మాధవరం కృష్ణారావు కార్పోరేటర్ పగుడాల శిరీష బాబురావుతో కలిసి బాలాజీ నగర్ డివిజన్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 ఏళ్ళుగా చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చేసి చూపించామన్నారు. ఇప్పుడు ఏదో వచ్చి అదిచేస్తాం, ఇది చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో ఎక్కడైనా రూ.2000లు పెన్షన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అలాగే 24 గంటలు విద్యుత్ ఇస్తున్నారా అని సవాల్ విసిరారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టారని అందుకు నిదర్శనమే ఇటీవల జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న పురస్కారాలు చూసి తెలుసుకోవాలన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థితిలోకి చేరుకుందని ఒకప్పుడు బీడు భూములతో ఎండిన చెరువులతో వలస ప్రజలతో తెలంగాణ రాష్ట్రం అల్లాడిపోయేదని నేడు పచ్చని పంట పొలాలతో నిండుకుండల్లా చెరువులతో కళకళలాడుతున్న తెలంగాణను చూస్తున్నామన్నారు. మళ్ళీ ఇదే అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమ ంత్రి కెసిఆర్ ఉండాలని తనను కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం



హైదరాబాద్ వార్త

# నగరంలో అమిత్‌షా రోడ్‌షోలకు విశేష స్పందన

- జనసంద్రమైన రోడ్లు
- దారిపొడువునా పుష్పవర్షం కురిపించిన అభిమానులు
- అమిత్‌షాను చూసేందుకు మేడలెక్కిన జనం
- వేలాదిగా తరలి వచ్చిన బిజెపి శ్రేణులు





బంగ్లాలపైకి ఎక్కి అమిత్‌షాను చూస్తున్న అభిమానులు, ప్రజలు



జనసంద్రమైన అమిత్‌షా రోడ్‌షో దృశ్యం, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపి అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిలపై పుష్పవర్షంను కురిపిస్తున్న అభిమానులు



నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : శుక్రవారం రాజధాని హైదరాబాద్ మహానగరంలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా "రోడ్‌షో"లకు విశేష స్పందన వచ్చింది. రోడ్లన్నీ జన సంద్రమయ్యాయి. కిలోమీటర్ల దూరం ఎటు చూసినా చేతిలో కాషాయం జెండాలు, మోడీ, అమిత్‌షాల కటౌట్లు, మెడలో బిజెపి కండువలు పట్టుకొన్న జనమే కనిపించారు. భారత్‌మాతాకి జై... జై శ్రీరాం, జైజై శ్రీరాం... వందే మాతరం... నరేంద్రమోడీ నాయకత్వం వర్ధిల్లాలి వంటి నినాదాలతో రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, అంబర్‌పేట్ నియోజకవర్గాలు దద్దరిల్లిపోయాయి. ప్రజలు రోడ్డుకు ఇరువైపులా వేదికలను ఏర్పాటు చేసుకొని అమిత్‌షా, చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బిజెపి అభ్యర్థులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, రవియాదవ్, కృష్ణయాదవ్‌లపై పూలవర్షంను కురిపించారు. చిన్నా, పెద్ద, ఆడ, మగ అందరూ అమిత్‌షాను చూసేందుకు ఎగబడ్డారు. మేడలు ఎక్కారు. రాజేంద్రనగర్‌లోని హైదర్షాకోట్‌లో ఎస్ఎంపి, గౌతమి, శ్రీచైతన్య పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు అమిత్‌షాను చూసేందుకు రోడ్డుపై బారులు తీరి నిలబడ్డారు. అమిత్‌షా ప్రజలు, అభిమానులు అందరికి అభివాదం చేస్తూ వ ు ం దకు కదిలారు. చీకటి పడ్డా అభిమానులంతా అమిత్‌షాను చూసేందుకు ఇళ్లకు వెళ్లకుండా రహదారులపైనే నిల్చున్నారు. బిజెపి అగ్రనేత అమిత్‌షా పర్యటించిన నియోజకవర్గాలన్నింటిలో బిజెపి అభ్యర్థులు విజయ దుందుభిని మ్రోగిస్తారని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే ప్రత్యర్థి పార్టీలకు డిపాజిట్లు కూడా గల్లంతయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ రోడ్‌షోలలో బిజెపి నేతలు మల్లారెడ్డి, మహాలింగంగౌడ్, కడారి జనార్ధన్‌రెడ్డి, బిక్షపతి యాదవ్, మహేష్ యాదవ్, బీరప్ప, నాగేష్, బిజెపి అభిమానులతో పాటు ఎమ్మార్పీఎస్, జనసేనా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



## సచివాలయం వద్ద బైక్ స్టంట్స్‌తో యువకుల హల్‌చల్

హైదరాబాద్ నవంబరు 24 ప్రభాతవార్త : రాజధాని హైదరాబాద్‌లో యువకులు రెచ్చిపోయారు. అర్ధరాత్రి బైక్‌లపై విన్యాసాలు చేస్తూ హల్‌చల్ చేశారు. 50, 60 స్పీడ్‌లో..ఫ్రంట్ టైర్ పైకి లేపి..బ్యాక్ టైర్ బండి డ్రైవ్ చేస్తూ.. హ్యాండిల్‌పై కాళ్లు పెడుతూ.. యమా స్పీడ్‌లో వారి స్టంట్స్ మామూలుగా లేవు. తన బైక్ స్టంట్స్ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ పిచ్చెక్కిస్తున్నారు. సోషల్ మీడియాలో ట్రేడింగ్ కోసం స్టీల్ బ్రిడ్జి, సచివాలయం వంటి ప్రాంతాల్లో బైక్ స్టంట్స్ చేసి అప్‌లోడ్ చేశారు.వాటిని చూసిన ఓ నెటిజన్.. ఇలాంటి ప్రాంతాల్లో బైక్‌లపై విన్యా సాలు చేయడంతో సాధారణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ వీడియోను పోలీసులకు, రోడ్డు సేఫ్టీ అధికారులకు ట్యాగ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. ఇటువంటి వాటికి పాల్ప డిన యువకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన పోలీ సులు.. వీడియో ఆధారంగా స్టంట్స్ చేసిన యువకుడిని గుర్తించే పనిలో పడ్డారు.

## యాంటీ మైక్రోబయల్ రెసిస్టెంట్‌పై గాంధీలో అవగాహన





అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సికింద్రాబాద్, నవంబర్ 24 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో శుక్రవారం ఆస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ (హెచ్ఐసీసీ) ఆధ్వర్యంలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెంట్‌పై వైద్యులు అవగాహన కార్యాక్రమం జరిపారు. ఈ అంశంపై స్కిట్స్, డాన్స్, క్విజ్ లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వైద్య విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యాక్రమంలో డీఎంఈ, ఆస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ చైర్మన్, సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు, ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, మైక్రో బయాలజీ హెచ్ఓడీ డాక్టర్ జ్యోతిలక్ష్మీ, అర్చన, జెస్సి మోల్ ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# మెట్రోలో ప్రయాణించిన మంత్రి కెటిఆర్

**రాయదుర్గం-బేగంపేట వరకు మెట్రోలో ప్రయాణికులతో మాటామంతి**



రాయదుర్గం-బేగంపేట వరకు మెట్రోలో ప్రయాణించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్ నవంబరు 24 ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉన్నారు. మొన్నటి వరకూ రోడ్‌షోలు నిర్వహించిన కెటిఆర్ తన ప్రచారంలో సరికొత్త శైలిని అవలంభిస్తున్నారు. నగరంలో మెట్రోలో పర్యటించి తోటి ప్రయాణికులతో ముచ్చటించారు.శుక్రవారం హెచ్ఐసిసిలో రియల్ ఎస్టేట్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన రహేజా మైండ్ స్పేస్ మెట్రో స్టేషన్ నుంచి బేగంపేట్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఒక సాధారణ ప్రయాణికుడిగా మంత్రి కెటిఆర్ మెట్రోలో కనిపించడంలో ప్రజలు అయనతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించారు. మంత్రి తన 20 నిమిషాల ప్రయాణంలో పలువురితో ముచ్చటించారు. మహిళలు, వృద్దులతో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు యువకులు, యువతులలో కెటిఆర్ మాట్లాడారు. వారంతా తాము ఐటీ మరియు ఐటీ అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న విషయాన్ని కెటిఆర్ వారికి తెలిపారు. 30వ తేదీన ఎన్నికలు ఉన్న విషయం మీకు తెలుసా అని ప్రశ్నించిన కెటిఆర్, మీలాంటి చదువుకున్న యువకులు ముఖ్యంగా ఫస్ట్ టైం ఓటర్లు కచ్చితంగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని, ఒక గంట సమయాన్ని ఈ ప్రక్రియలో పాల్గొనేందుకు కేటాయిస్తే మరో ఐదు సంవత్సరాల పాటు మంచి నాయకులను ఎన్నుకోవచ్చని సూచించారు. 30వ తేదీన కచ్చితంగా ఓటు ప్రక్రియలో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతో పాటూ ప్రయాణించిన వారు కెటిఆర్‌ను తమ ఫోన్లలో వీడియోలు, ఫొటోలు తీసుకుంటూ సందడిగా గడిపారు.

# హనుమాన్ దేవాలయంలో లలితా మహాత్రిపురసుందరి, సుబ్రమ్మాణ్యప్రతిష్టాపన

చిక్కడపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి శివపంచాయతన సహిత, హనుమాన్ దేవాలయంలో 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు లలితా మహాత్రిపురసుందరి, సుబ్రమ్మాణ్యప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయ కమిటటీ అధ్యక్షుడు వెంకటకృష్ణ(బబ్లూ), ఉపాధ్యక్షుడు శేఖర్, కోశాధికారి రామకృష్ణ, పురోహితుడు నాగరాజు వివరించారు. శుక్రవారం ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 25న ఉదయం 8 గంటలకు శాంతతి వచనము, గణపతి పూజ, స్వస్తిపుణ్యహావాచనము, రుత్విగ్వరణము, నాంది సమారాధన, అఖండ దీపస్థాపన, రక్షాబంధనము, షోదశమాతృకాపూజ, వసోర్ధావ అంకురారోవణ, ద్వారపూజ, స్తంభపూజ, నవగ్రహా, వాస్తుక్షేత్రపాల, యోగినీ మంటపారాధన, సర్వతోభద్ర మండలపూజ, బ్రహ్మ కలశ స్థాపనము, లలితా, చండీ జపహోమాలు(నవనీత చండీ పారాయణము ఖడ్గమాల), లలితా అష్టోత్తర సహస్రనామ, త్రిశతి పారాయణాలు, కుండ ప్రతిష్టమూలమంత్ర హవనము, జలాధివాసపూజ, నైవేద్యము, మంగళహారతి, మంత్రపుష్పం ఉంటుందన్నారు. 26న ఉదయం 8గంటల నుంచి లలితా, చండీ హవనము, సుబ్రమ్మాణ్య హవనము, ప్రాసాదన్యాసము, క్షీరాధివాస, పుష్పాధివాస, ధాన్యాధివాస, ఘృతాధివాస, వస్త్రధివాస, శయ్యాధి వాసములు, యంనరతసంస్కారము, నవకలశ స్నపము, సంపారాజ్యసంస్పర్శనము, నైవేద్యము, మంగళహారతి, మంత్రపుష్పం ఉంటుందన్నారు. 27న ఆలయ సంప్రోక్షణ, గర్వన్యాసం, బబీజన్యాసం,నవరత్నన్యాసం, ధాతున్యాసం, యంత్రప్రతిష్ట, బ్రమ్మశీల-కుర్మశిల స్థాపనము విగ్రహస్థాపన, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీలనం, కళాన్యాసం, సాధారణ విశేష న్యాసాలు, మహాస్నపనము, షోడశోపచారపూజ, వాహన ప్రతిష్ట, శిఖర స్థాపనము, శ్రీచక్రర్చనం, ధ్వాజార్చనము, దేవతాహవనము, బలిహార ణము, పూర్ణాహుతి, మంగళహారతి, మహామం త్రపుష్పం, భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఇదే కార్యక్రమాల లో భాగంగా లోకకళ్యాణార్థం ఈ ప్రతిష్టాపన మహోత్సవాలలో భక్తుల శ్రేయస్సుకై విశేష పూజలు నిర్వహించి జగన్మాత రాజరాజజేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

# జోరువానలోనూ కొనసాగిన జగదీశ్వర్‌గౌడ్ ప్రచారం

**మార్పు కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు: శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్**



కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలు నేడు మార్పు కోరుకుంటున్నారని, అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధమయ్యారని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. అవినీతిరహిత, నీతివంతమైన పాలన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జగదీశ్వర్‌గౌడ్ పర్యటించగా, జోరువానలోనూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్, సుభాస్ చంద్రబోస్ నగర్ కాలనీల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీలో చేరిన వారిని కండువాలతో ఆహ్వానించారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని స్థానికులను అభ్యర్థించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్‌నగర్, మయూరినగర్, మియాపూర్ గ్రామం, నడిగడ్డ తాండా తదితర ప్రాంతాల్లో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీలతో రోడ్‌షో నిర్వహించారు. సాయంత్రం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నేడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధమయ్యా రని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజా స్పందనను చూస్తే ఇప్పటికే కాంగ్రెస్ విజయం ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపితోనే సుస్థిర, సమర్థవంతమైన పాలన సాధ్యం

- రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి
- తోకల రోడ్‌షోతో జనసంద్రమైన హైదర్షాకోట్ గ్రామం



గండిపేట మండలం హైదర్షాకోట్‌లో సభా వేదికపై నుంచి ప్రసంగిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర, సమర్థవంతమైన పరిపాలన సాధ్యపడుతుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట్ మండల పరిధిలోని హైదర్షాకోట్‌లో పర్మేష్ హోటల్ నుంచి కేంద్రీయ విహార్ వరకు భారీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రోడ్డుపై ఎటు చూసినా బీజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులే కనిపించారు. సభా వేదికపై నుంచి అభిమానులను ఉద్దేశించి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ప్రధాని మోడీ పాలనతో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదిగిందన్నారు. ఏ రంగంలో చూసినా భారతదేశం అగ్రదేశాలకు ధీటైన పోటీనిస్తుందన్నారు. పాకిస్థాన్ ఎక్కడ బాంబులు వేస్తుందోనని భయపడే స్థాయి నుంచి మనం ఎక్కడ దాడి చేస్తామో అని ఆదేశం వణికిపోయే స్థాయికి దేశంను భద్రత పరంగా పటిష్టం చేశారన్నారు. అలాంటి సుస్థిరమైన పాలనను రాజేంద్రనగర్‌లో తీసుకు వచ్చేందుకు బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**రాజేంద్రనగర్‌లో :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఎమ్మార్పిఎస్ నాయకులు ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లను తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. బుద్వేల్ నుంచి 100.మంది బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ నేతలు వనం నర్సిహ్మా, మద్దిలేటిలు మాట్లాడుతూ బిజెపి గెలిస్తేనే మా మూడు దశాబ్దాల వర్గీకరణ కల నెరవేరుతుందన్నారు. బిజెపి గెలుపు కోసం రేయింబవళ్లు కష్టపడుతామని, ఇంటింటికి తిరిగి కమలంకు ఓట్లేయిస్తామని పేర్కొన్నారు. ప్రతీ దళిత గడపకు వెళ్లి మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు రావాలంటే బిజెపికి అండగా నిలవాలని కోరుతామని, మాదిగలందరిని చైతన్యవంతులను చేస్తామని ప్రకటించారు. బిజెపితోనే మాదిగల రిజర్వేషన్ల అంశం పరిష్కారమవుతుందన్న ప్రగాఢ విశ్వాసం మాదిగల్లో బలంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఆదేశం ఇచ్చినా అందుకు వందశాతం కట్టుబడి మేమంతా పని చేస్తామని, రాజేంద్రనగర్‌లో బిజెపిని గెలిపించుకొని తీరుతామని స్పష్టం చేశారు.



లాలాపేట్‌లో మహిళలతో మాట్లాడుతున్న అభ్యర్థి పద్మారావుగౌడ్

## తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశాను : పద్మారావుగౌడ్

తార్నాక, నవంబర్ 24 ప్రభాతవార్త: తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశానని అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతారని బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన లాలాపేట్‌లో మాట్లాడుతూ లాలాపేట్‌లో రోడ్డు విస్తరణ పనులు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు మున్సిపల్ గ్రౌండ్‌లో మల్టిపర్పస్ హాల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంతో మందికి సీఎంఆర్ఎఫ్, శాదీ ముభారఖ్, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు, దళిత బందు, బీసీ బంధు వచ్చేవిదంగా చూశానని చెప్పారు. ప్రజలు తప్పకుండా బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిటిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మద్దూరి సాయి తులసి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వివేకానంద

పేట్ బషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో భాగంగా 129 సూరారం డివిజన్‌లోని పలు కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో టిటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి సాయి తులసి తన పదవికి రాజీనామ చేసి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి మద్దతు ఉంటే మన ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జి.హేమలత సురేష్‌రెడ్డి, ఫిషరీస్ కో ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, సీనియర్ నాయకులు ఎంఎస్.వాసు, వారాల వినోద్, కల్పన, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలి

**మాదిగ మేధావుల ఫోరం సదస్సు తీర్మాణం**



బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం సదస్సులో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ తదితరులు

చిక్కడపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలని మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎస్సీల వర్గీకరణ-పరిష్కారల మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఫోరం అధినేత డాక్టర్ చీమా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు తీర్మాణాలను ఆమోదించారు. మాదిగ దండోరా ఉద్యమం ఎవరో ఒక్కరి ఉద్యమం కాదని, ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాలది అని, ఈ ఉద్యమం గత 30 సంవత్సరాలు అనేక మంది తమ జీవితాలను ఫణంగా పెట్టి చేశారని, ఈ ఉద్యమాన్ని ఏదో ఒక పార్టీకి తాకట్టు పెడతామంటే కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని పేర్కొంది. వర్గీకరణ కోసం కమిటీ మోదీ వేస్తామనటం మరోసారి మోసం చేయటమేనని, 10 సంవత్సరాలుగా అధికారంలో ఉంటూ అనేక చట్టాలను రాత్రికి రాత్రికి చేసిన మోదీ 10 సంవత్సరాల తర్వాత కమిటీ వేస్తామనడం హాస్యాస్పదమని వివరించింది. 2014 సంవత్సరంలో అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన మోదీ 10 సంవత్సరాలు కూడా చేయకుండా కేవలం ఎన్నికల ముందు కమిటీ వేస్తామనడం ఎంతవరకు నమ్మదగినదో మాదిగలు ఆలోచించాలని విజ్ఞప్తి చేసింది. రాబోయే తరాలు అసమానతలు లేని సమాజం కోసం పనిచేసే ఉద్యమం అని, అటువంటి ఉద్యమం చేస్తున్న మాది సమాజం 'మనువాదభావజాల పార్టీలు'కు మద్దతుగా ఎట్టిపరిస్థితుల్లో మనువాద భావజాలాన్ని నిర్మూలించాలంటే మనువాద పార్టీలకు మద్దతు ఇవ్వొద్దని మాదిగ సమాజానికి పిలుపునిచ్చింది. ఈసమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ నతానియేలు, గౌరవ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి పాల్గొన్నారు.

## కార్తీక సమారాధన

చిక్కడపల్లి, నవంబరు 24ప్రభాతవార్త: ముషీరాబాద్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం 25న గాంధీనగర్ ఎస్‌బిఐ కాలనీ శ్రీకంచికామకోటి పీఠం, హరిహర క్షేత్రం ఆవరణలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు జి.నిర్మలాదేవి, సభ్యులు ఎస్.రామకృష్ణ, ఒరుగంటి మోహన్‌రావు, కరణం సురేశ్, కె.నారాయణరావు, చిరువోలు మురళీకృష్ణ, వంగల వెంకటేశ్, చిరుబోలు లలితకుమారి, ఆకెళ్ళ రవికుమార్, చావలి విశ్వేశ్వరరావు, అయ్యగారి రామకృష్ణ వివరించారు. ఆకెళ్ళ రాఘవేంద్ర అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మాజీమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, రిటైర్డ్ డిఎఫ్ఓ సురేశ్‌చంద్ర, రిటైర్డ్ ఏసీపీ చంద్రమౌళి, ద్రోణంరాజు రవికుమార్, సిఎల్.నరసింహారావు, అన్నదానం సత్యనారాయణమూర్తి, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్, రంగావజ్జల రాధాకృష్ణ, బిఎస్ఎస్ఎస్ ముషీరాబాద్ అధ్యక్షుడు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లలితాపారాయణం, భక్తి సంగీత విభావరి ఉంటుందన్నారు.

# అగ్రికల్చర్, ఐటి రంగాలను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన కెసిఆర్

**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ**



పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త : ఓవైపు అగ్రికల్చర్, మరోవైపు ఐటి రంగాన్ని సమాంతరంగా అభివృద్ధి చేసిన విలక్షణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగం, ఐటి రంగంలో నేడు తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు కాలనీలు, బస్తీలు, కుల సంఘాల సభ్యులతో అత్మీయ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాలక్రిష్ణ నగర్, రామారావు నగర్, పాపారాయుడు కాలనీ వాసులతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి అరెకపూడి గాంధీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో స్థానిక కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆత్మీయ సమావేశంలో గాంధీ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి సోమవంశ సారా క్షత్రియ సంఘం సభ్యులతో బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్మీయ సమావేశం నిర్వహించగా, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు అరెకపూడి గాంధీకి అందజేస్తామంటూ తీర్మానం చేసి, తీర్మాణ ప్రతిని గాంధీకి అందజేశారు. హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీలకు చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆరెకపూడి గాంధీ పార్టీలో చేరిన వారికి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు వ్యవసాయం లేదా వ్యవసాయేతర రంగాల్లో తమ ముద్రను చూపించే వారని, కానీ అటు వ్యవసాయ రంగాన్ని, ఇటు ఐటి రంగాన్ని ఒకేసారి దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఘతన కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి సొసైటీ వాసుల మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి గార్డెన్ సొసైటీ అపార్ట్‌మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్నాశివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, సురేందర్‌రెడ్డి, షిరాజ్ హాజీయాని గార్డెన్ హౌసింగ్ సొసైటీ కన్వీనర్, కరీం అజనీ ప్రెసిడెంట్ కౌన్సిల్ ఫర్ సెకబాద్, అమీన్ రౌజానీ కో కన్వీనర్ జిహెచ్ఎస్, హుస్సేన్ మర్చంట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలతో పాటు 2000 మంది అపార్ట్‌మెంట్ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో ఉన్న వనరులను సద్వినియోగం చేస్తే ప్రపంచంలో మనదే సంపన్నదేశం

సైఫాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త: భారతదేశంలో ఉన్నన్ని వనరులు ప్రపంచంలో మరేక్కడ లేవని, ఈ వనరులు సద్వినియోగం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం చెందాయని మహేశ్వరం, ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇండిపెండెంట్ అభ్యర్థి, ప్రముఖ నేషనల్ హైవే ఇంజనీర్ ఈసరి సూర్యప్రకాష్‌రెడ్డి చెప్పారు. మన దేశంలో ఉన్న వనరులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సద్వినియోగం చేస్తే ప్రపంచంలో సంపన్న దేశంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరాన్ని శక్తివంతమైన స్మార్ట్ సిటిగా మార్చాలని, ఇందుకు శ్రేయస్సు కోసం పౌరులందరూ సహకరించాలని, నగరంలో జీవన నాణ్యత, మౌలిక సదుపాయాలు, సేవలను మెరుగు పరిచే సమగ్ర కార్యక్రమాల సమితికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. హానికరమైన మత్తు పదార్థాల ను నిషేధించడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తదితర కార్యక్రమాలను చేపడతామని ఆయన వివరించారు.

## బిసి జాబితా నుంచి తొలగించిన తూర్పు కాపులను తిరిగి చేర్చిన పార్టీలకే మద్దతు

సైఫాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకే అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని తెలంగాణ తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జల్లు హేమసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాసరావునాయుడు తదితరులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి తూర్పు కాపులు రిజర్వేషన్‌లు పొందుతున్నారని, 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే బిసి జాబితాలో ఉన్న తమను అన్యాయంగా తొలగించిందని, దీంతో గత 9 సంవత్సరాల నుంచి విద్యార్థులు, యువత ఎంతో నష్టపోయారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమైనారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించబడిన 26 కులాల్లోని ఓటర్లు రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఉన్నారని తమకు స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీకే ఎన్నిక ల్లో మద్దతు ఇస్తామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మూసాపేటలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందులో భవిషత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మీకాంత్ సునీల్

ముషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఎస్సీ మోర్చా) లక్ష్మీకాంత్ సునీల్ కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు శుక్రవారం ఆయన ముషీరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ 2007లో డాక్టర్ కే.లక్ష్మణ్ ఆహ్వానం మేరకు బీజేపీలో చేరిన తనకు పార్టీలో సరియైన గుర్తింపు లేకపోవటం వల్ల ఆ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. 2007 నుండి బీజేపీ అభివృద్ధికై తాను ఎంతో కృషి చేశానని, పార్టీ ఏ పోరాటానికి పిలుపునిచ్చినా ముందుండి పోరాడేవాడినని గుర్తు చేశారు. బీజేపీలో తనకు సరియైన స్థానం కల్పించకుండా అనేక మంది అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీ సర్వ సభ్యత్వానికి రాజీనామా చేసి, రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, ముషీరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

**చాంద్రాయణగుట్ట నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి పోటీ**



ఎంఐఎం - అక్బరుద్దీన్ ఓవైసీ



బిఆర్ఎస్ - ముప్పిడి సీతారాంరెడ్డి



కాంగ్రెస్ - బోయ నగేష్ (నరేష్)



బిఎస్పి - మూల రామ్‌చరణ్ దాస్

చార్మినార్, నవంబరు 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్దులుగా ఏఐఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ, బిజెపి అభ్యర్థిగా కౌడి మహేందర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోయ నగేష్ (నరేష్), బిఆర్ఎస్ అభ్యర్థిగా ముప్పిడి సీతారాంరెడ్డి, బిఎస్పీ అభ్యర్థిగా మూల రామ్ చరణ్‌దాస్‌తో పాటు పలువురు బరిలో ఉన్నారు. పోలీంగ్ గడువు సమీపిస్తుండటంతో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీల అభ్యర్ధులు తమ విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జంగమ్మెట్, రియాసత్‌నగర్, లలితాబాగ్, కంచన్‌బాగ్ ,బార్కస్, చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ డివిజన్లలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్దులు విజయం సాధించారు. నియోజకవర్గంలో 337815 మంది ఓటర్లు ఉండగా వారిలో 168945 మంది పురుషులు, 168838 మంది మహిళలు, 32 మంది ఇతరులు ఉన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిజెపి అభ్యర్థి సయ్యద్ షెహాజాదిపై 80264 మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఎంఐఎం అభ్యర్థి అక్బరుద్దీన్ ఓవైసీకి 95341 ఓట్లు లభించగా, బిజెపి అభ్యర్థి షెహాజాది సయ్యద్‌కు 15078 ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డికి 14227 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ఈసా బిన్ మిశ్రికు 13110 ఓట్లు లభించాయి. ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుల అసదుద్దీన్ ఓవైసీ సోదరుడైన అక్బరుద్దీన్ ఓవైసీ 1999 నుంచి 2018 ఎన్నికలు వరకు వరుసుగా ఐదు సార్లు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర శాసన సభ పక్ష నాయకులుగా కొనసాగిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి ఏఐఎంఐఎం తరుపున బరిలో ఉన్నారు. కాగా బిజెపి మొదట సీనియర్ బిజెపి నాయకులు ఊరడి సత్యనారాయణ ముదిరాజ్‌ను చాంద్రాయణగుట్ట బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది. అనారోగ్యం కారణంగా ఆయన పోటీ చేయ లేదు. 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో జంగమ్మెట్ డివిజన్ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ బిజెపి నాయకులు కౌడీ మహేందర్‌ను ఎన్నికల బరిలోకి పార్టీ అధిష్టానం దింపింది. పాతబస్తీ శివాజీనగర్ బిసి సామాజిక వర్గానికి చెందిన బోయ నగేష్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగిన బోయ నగేష్ 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉప్పుగూడ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేశారు. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి నప్పటి నుంచి పార్టీలో కొనసాగుతున్న పాతబస్తీ కందికల్‌గేట్ ప్రాంతానికి చెందిన నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ముప్పిడి సీతారాంరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. 2014, 2018 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ముప్పిడి సీతారాంరెడ్డి 2023 ఎన్నికల్లో మూడవ సారి చాంద్రాయణగుట్టు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ తరుపున బరిలో ఉన్నారు. పాతబస్తీ సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన, తెలంగాణ అంబేద్కర్ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మూల రాంచరణ్ దాస్ బిఎస్పీ పార్టీ అభ్యర్థిగా మొదటి సారి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు ఏఐఎంఐఎం, రెండు సార్లు ఇండిపెండెంట్లు, (ఎంఐఎం బలమరిచిన) ఒక సారి ఎంబిటి పార్టీల అభ్యర్దులు గెలిచారు. ప్రస్తుత ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ఐదు సార్లు, అమానుల్లాఖాన్ ఎంబిటి, ఎంఐఎం తరుపున ఒక్కొక్కసారి, ఇండిపెండెట్‌గా (ఎంఐఎం బలపరిచిన) రెండ్లుసార్లు గెలు పొందారు. ఎన్నికల ప్రచారానికి సమయం దగ్గర పడుతుండటంతో ఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలు నియోజకవర్గంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేయటంతో వాతావారణం వేడెక్కింది. అభ్యర్దులు తమ విజయం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఎంఐఎంకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ప్రతీ ఎన్నిక ల్లో కంచుకోటగా నిలుస్తున్నది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో నుంచి 2018 వరకు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారి వివరాలు పైన.

| | | |
|---|---|---|
| 2018 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2014 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2009 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2004 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1999 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1994 | అమానుల్లాఖాన్ | ఎంబిటి |
| 1989 | అమానుల్లాఖాన్ | ఏఐఎంఐఎం |
| 1985 | అమానుల్లా ఖాన్ | ఇండిపెండిట్ |
| 1983 | అమానుల్లాఖాన్ | ఇండిపెండిట్ |
| 1978 | అమానుల్లాఖాన్ | ఇండిపెండింట్ |

## దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023

చిక్కడపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త: దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023 కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు జేఏసీ అధినేత, ప్రముఖ న్యాయవాది ఎస్.నాగేందర్ వివరించారు. శుక్రవారం చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 26న నగరంలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ న్యాయవాది, రచయిత డాక్టర్ హెచ్‌సి.ఉపాధ్యాయ్, సీనియర్ న్యాయవాదులు గుర్రం సత్యనారాయణ యాదవ్, సి.మల్లేశ్వరరావు, డబ్ల్యుబి.శ్రీనివాస్, హైకోర్ట బార్‌కౌన్సిల్ పూర్వ ప్రధాన కార్యదర్శి టి.కె.శ్రీధర్, తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ సాయి చక్రవర్తి, పూర్వ గవర్నమెంట్ ప్లీడర్ కె.బాలకృష్ణ పాల్గొంటారన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్ ప్రాంతాలలో చైర్ పర్సన్ రేఖ యాదగిరి, ఖానాపూర్‌లో మాజీ సర్పంచ్‌లు మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సిహ్మాలు, నార్సింగిలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మంచిరేవులలో ప్రవీణ్ యాదవ్, పి.రమేష్, కోకాపేట్‌లో శివారెడ్డి, గండిపేటలో సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్‌లు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్, ప్రశాంత్ యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అశోక్ ఆయదవ్ తన ప్రచారంలో భాగంగా మమ్ములను వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో విమర్శించారని, వెంటనే ఆయన బేషరుతుగా మాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా విమర్శలు చేయడం, తమ పార్టీకే ఓట్లు వేయాలని కోరాలని, ఇలా వ్యక్తిగతంగా, అసభ్య పదజాలంతో విమర్శించడం సిగ్గుచేటని, ఇలాంటి నేతలకు గండిపేట ప్రజలు ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## ఓటమి భయంతోనే తమ కార్యకర్తలపైన దాడులు: కోట నీలిమ

బేగంపేట నవంబరు 24, ప్రభాతవార్త : ఓటమి భయంతోనే బీ ఆర్ ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని, తాము ఎవరికీ భయపడేది లేదని, కార్యకర్తలకు అండగా నిలబడతామని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు. శుక్రవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ మసీదు వద్ద తమ ప్రచారాన్ని అడ్డుకుని తమపై దాడులకు దిగారని, అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బేగంపేట పోలీస్‌స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసామన్నారు. అందరి అనురాగం, ఆప్యాయతలు గెల్చుకుని సనత్‌నగర్ నుంచి తప్పకుండా తాము గెలుస్తాననే ధీమాను ఆమె వ్యక్తం చేసారు.

# బిఆర్ఎస్‌తోనే సంక్షేమం,అభివృద్ధి : బండారి లక్ష్మారెడ్డి



రామంతాపూర్‌లో బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న ముస్లిం సోదరులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి, బొంతు శ్రీదేవి తదితరులు

**ఉప్పల్, కుషాయిగూడ, తార్నాక, నేరేడ్‌మెట్, నవంబర్ 24 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే పేదల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివిధ కుల సంఘాలు, కాలనీ నేతలను కలిసి ఓటు వేయాలని కోరారు. ఉప్పల్ లారీఓనర్స్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో పి.శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రసంగించారు. లారీ అసోసియేషన్‌కు స్థలం కేటాయించడంతోపాటు, వారికి అన్ని విధాలుగా చేయూత అందిస్తామన్నారు. బిఆర్ఎస్ గెలుపుకు పనిచేస్తామని అసోసియేషన్ నేతలు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సర్వ బాబుయాదవ్, పసుల ప్రభాకర్‌రెడ్డి, పలువురు లారీ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

**ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి కృషి : బిఎల్ఆర్...** ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిపేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్, రామంతాపూర్ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

**బిఎల్ఆర్‌కు కాలనీవాసుల మద్దతు...** మాజీ కార్పొరేటర్లు పావని మణిపాల్ రెడ్డి, కొత్త రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె ప్యారడైజ్ ఫైవ్ ఎలిమెంట్స్ అపార్ట్మెంట్స్ కాప్రా సభ్యులు మాట్లాడుతూ అందుబాటులో ఉండే నాయకుడు, బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కుటుంబాలకు సేవ చేసిన ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, మల్లేష్, శ్రీధర్‌రెడ్డి, రాజు, గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యాదవుల సంక్షేమానికి కృషి : బిఎల్ఆర్...** నాచారం ఐడిఏ స్వాగత్ ఫంక్షన్ హాల్లో ఉప్పల్ నియోజక వర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన యాదవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ యాదవులకు ప్రాధాన్యతనిచ్చి వారి సంక్షేమం కృషి చేసారని, అభివృద్ధిని గుర్తించుకుని తనకు మద్దతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, శాంతిశేఖర్, ఎర్రగొల్ల మల్లేష్‌యాదవ్, సర్వబాబు యాదవ్, అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి : రేవంత్‌రెడ్డి

## రేవంత్ రోడ్ షోతో కాంగ్రెస్‌లో ఉత్సాహం



రోడ్ షోలో ప్రసంగిస్తున్న రేవంత్‌రెడ్డి చిత్రంలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కార్నర్ మీటింగ్‌లో ముస్లింలతో మాట్లాడుతున్న కెఎల్ఆర్

**ఎల్బినగర్, సరూర్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్కేపురం డివిజన్లో జరిగిన రోడ్‌షో కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కేపురంలో రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఘనస్వాగతం పలికారు. భారీ వర్షంలోనే రేవంత్‌రెడ్డి ప్రసంగం కొనసాగింది. రేవంత్‌రెడ్డి రోడ్‌షో కార్యక్రమం నిర్వహించడంతో నాయకులు కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. కేఎల్ఆర్ అంటే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలియనివారు లేరని, నిఖార్సైన కాంగ్రెస్ నాయకుడు కేఎల్ఆర్ అని, ఆయన గెలుపు రేవంత్ గెలుపు అని చెప్పారు. కాంగ్రెస్ సైనికులు కష్టపడి సబితమ్మని గెలిపిస్తే పార్టీకి, కార్యకర్తలకి ద్రోహం చేసి బీఆర్ఎస్‌కి అమ్ముడుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్ముడుపోయిన సబితమ్మని తుక్కుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు అందరు కష్టపడి పని చేసి మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీకోసం, టికెట్ త్యాగం చేసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్ల నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్నా గణేష్‌నేత వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌తోనే ముస్లిం మైనారిటీ సంక్షేమం : కెఎల్ఆర్..** కాంగ్రెస్‌తోనే ముస్లిం మైనారిటీల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్‌నగర్ బస్తీల్లో ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి పాదయాత్రలు చేస్తూ, కార్నర్ మీటింగ్‌లలో స్థానికులతో కాంగ్రెస్ పాలనలోనే ముస్లిం మైనారిటీల సంక్షేమానికి బాటలు పడ్డాయనీ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ముస్లింలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల స్కీంలను అర్హులైన ముస్లిం కుటుంబాలకు అమలయ్యేలా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.

# ఎల్‌బినగర్ అభివృద్ధికి పట్టం కడతాం : యాదవ సంఘం



సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న యాదవ సంఘం సభ్యులు

**వనస్థలిపురం, నవంబర్ 24 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తికి పట్టం కడితే మరింత అభివృద్ధి జరుగుతుందని ఎల్బినగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యరిత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షుడు మైకేల్ మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మల్లికార్జుననగర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన యాదవ సంఘం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా యాదవులంతా ఐక్యంగా ఉండి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేసామని అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ పెద్ద పీట వేసారన్నారు. సంక్షేమ ఫలాలు ఆగకుండా అన్ని వర్గాల ప్రజలకు చేకూరుతున్నాయని, సిఎం కెసిఆర్ మూడవసారి సిఎం కావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు సుధీర్‌రెడ్డికి తమ మద్దతు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఎల్బినగర్‌లో అభివృద్ధికే పట్టం కడతారని, సుధీర్‌రెడ్డి మూడవసారి ఎమ్మెల్యే అవుతారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మయాదవ్, గణేష్‌యాదవ్, సాయియాదవ్, చాపల శ్రీనివాస్‌యాదవ్, అజయ్‌యాదవ్, శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది : సబితారెడ్డి



రోడ్ షోలో ప్రసంగిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో గడచిన ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న మహేశ్వరం నియోజకవర్గానికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఓటు వేస్తే ప్రజా సంక్షేమం, అభివృద్ధి కుంటుపడుతుందని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర విద్యా శాఖమంత్రి పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచారరోడ్‌షోలలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలకు అధికార దాహమే తప్ప అభివృద్ధి, సంక్షేమం పట్టదని తెలిపారు. ప్రతిపక్షాలను ఈ ఎన్నికల్లో నమ్మితే ఆగమయ్యే పరిస్థితి కలుగుతుందని ఆమె హెచ్చరించారు. ఓటు వేసే ముందు ప్రజలు ఒక సారి ఆలోచించుకోవాలనీ.. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమం ముందు కూడా కొనసాగాలంటే బిఆర్ఎస్‌కే పట్టంకట్టాలని ఆమె కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బంగారు భవిష్యత్తు కోసం తనకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తిరుగులేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఆమె పేర్కొన్నారు.

**సబితమ్మతోనే మహేశ్వరానికి భరోసా: కార్తీక్‌రెడ్డి...** మహేశ్వరం నియోజక వర్గఅభివృద్ధి, సంక్షేమం సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమవుతుందని బిఆర్ఎస్ జాతీయ మీడియా స్పోక్స్‌పర్సన్ పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్తీక్‌రెడ్డి సమక్షంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు రేకల గోపాల్, పలు ప్రజాసంఘాల నేతలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అనుచర గణంతో కలిసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కార్తీక్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబితమ్మనే మహేశ్వరం నియోజకవర్గ భవిష్యత్తుకు భరోసా అనీ ఆమెను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సబితమ్మపై నమ్మకంతో పార్టీలో చేరిన గోపాల్ తదతరులకు కార్తీక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి : అందెల



ర్యాలీలో కార్యకర్తలు ఇచ్చిన కరవాలాన్ని ప్రదర్శిస్తున్న అందెల

**సరూర్‌నగర్, నవంబర్ 24 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైందని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని ఉదో య్‌గనగర్ కమాన్‌నుండి బడంగ్‌పేట్ కాలనీలు, గాంధీనగర్ మీదుగా శ్రీనిలయవరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా హాజరైన అందెల మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన హామీలు నీటి మీద రాతల్లాగా అయ్యాయని ఎద్దేవా చేశారు. కార్పొరేషన్‌కు రూ.50 కోట్లు ఇస్తామని హరితహారం సాక్షిగా సిఎం ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. బడంగ్‌పేట్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హామీ కూడా నెర వేరలేదని ఆయన ఎద్దేవా చేశారు. సిఎం, మంత్రి అభివృద్ధిని శిలాఫలకాలకే పరిమితం చేశారని ఆయన ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వస్తే పెరిగిన ఇంటి పన్నులు తగ్గించి అభివృద్ధి, ప్రజా సంక్షేమం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, నడికుడ యాదగిరి, గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనితా రాణి ప్రభాకర్, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీనివాస్, కుంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మీర్‌పేట్‌లో అందెల కుమార్తె ప్రచారం...** బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అందెల శ్రీరాములు యాదవ్‌కు మద్దతుగా ఆయన పెద్ద కుమార్తె సోని మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని సిర్లాహిల్స్, ప్రగతిహిల్స్ కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె కరపత్రాలు పంచుతూ తన తండ్రిని ఈ సారి తప్పక గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిక్షపతిచారి మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ద్వారానే అన్ని వర్గాలకు సమ న్యాయం: మందకృష్ణ



హయత్‌నగర్‌లో ప్రచారంలో మాట్లాడుతున్న మందకృష్ణ

**హయత్‌నగర్, నవంబరు 24 ప్రభాతవార్త:** అన్ని వర్గాలకు సమన్యాయం బీజేపీ ద్వారానే సాధ్యమని... దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేశారని ఆయనను గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎల్.బి.నగర్ బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి హయత్‌నగర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ దగా చేశారని, నరేంద్రమోడీ ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమన్నారు. బీసీని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన బీజేపీ ద్వారానే వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు. సమాజంపట్ల బాధ్యతతో ఎమ్మార్పీఎస్ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న తనను దళిత ముఖ్యమంత్రి హామీని నెరవేర్చాలని కోరినందుకు జైల్లో వేయించారన్నారు. దళితులకు 3 ఎకరాల భూమిని పంచుతానన్న కేసీఆర్ మాటతప్పారని ఆయనకు ఓటు ఎందుకు వేయాలన్నారు. కేసీఆర్ కుటుంబంలోని నలుగురికి పదవులు వచ్చాయని, ప్రశ్నించేవారిని జైలుకు పంపడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. ప్రధాని నరేంద్రమోడి మాదిగల సమావేశానికి రావడం ఆయనకు వారిపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎల్.బి.నగర్‌లో దళితులు, బీసీలు ఏకమై బీజేపీకి ఓటు వేసి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**గడ్డిఅన్నారం డివిజన్‌లో...** కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్ వివిధ కాలనీలలో ప్రజా ఆశీర్వాద్ యాత్రలో భాగంగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో నాకు ప్రతీ గల్లీ, ప్రతీఇల్లు తెలుసని, నేను పుట్టింది ఇక్కడే, పేదల బాధలు తెలుసని, వాటి పరిష్కారానికై అనేక సంవత్సరాలు పోరాటం చేశానన్నారు. నా పోరాటాలను గుర్తించి బీజేపీ పార్టీకి అవకాశం ఇస్తే డివిజన్‌ని అభివృద్ధి చేస్తానని సామ రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి జయప్రకాష్, ఏనుగు శ్రీధర్‌రెడ్డి, వివిధ కాలనీవాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు ఖాయం

## ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీకి గట్టి షాక్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు



హైమావతికి పార్టీ కండువా కప్పుతున్న చిలుక మధుసూదన్‌రెడ్డి

**హయత్‌నగర్, తుర్కయాంజాల్, నవంబర్ 24 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఎవరూఅడ్డుకోలేరని పెద్దఅంబర్‌పేట 9వ వార్డు కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి అన్నారు. మల్‌రెడ్డి గెలుపుకోసం ఆయన వార్డుపరిధి లక్ష్మారెడ్డిపాలెం, మల్లికార్జునగర్‌కాలనీ, సాయికుటీర్, లుంబినిహిల్స్‌లో ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఆయా కాలనీల ప్రతినిధులతో సమావేశమై హస్తంగుర్తుకు ఓటువేసి మల్‌రెడ్డి రంగా రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రస్తుత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని, మల్‌రెడ్డి గెలుపుతో వాటిని పూర్తిచేస్తామన్నా రు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ప్రాతినిథ్యం వహిస్తున్న కౌన్సిలర్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షమయ్య, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, వెంకటరమణ, వెంకట్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిక....** ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్ గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, తెలంగాణ ఉద్యమకారులు హైమావతితో సహా 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. తెలంగాణకోసం పోరాడిన ఉద్యమకారులను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీ నాయకుడు మస్కు రమేష్ మల్‌రెడ్డి రాంరెడ్డి సమక్షంలో యాచారం సీనియర్ నాయకులు రమావత్ బిచ్చనాయక్, మహమ్మద్ గౌస్ సమన్వయంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తను కృషి చేస్తానని తెలిపారు.

**ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ రోడ్ షో కార్యక్రమానికి విచ్చేయనున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రోడ్ షో లో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నీ అధిక మెజార్టీతో గెలిపించాలని రోడ్ షో కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. నియోజవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, తాడిచెట్టు అశోక్‌గౌడ్, మేకం అంజయ్య, కుంట గోపాల్‌రెడ్డి, గుండా ధనరాజ్, గౌని రాముగౌడ్, గుండా నరసింహ, అనిల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్‌రావు, వేముల శంకర్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో బిఆర్ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన : మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**మల్కాజిగిరి, నవంబర్ 24 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని మల్కాజిగిరి బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఈస్ట్ ఆనంద్‌బాగ్, దుర్గానగర్, అల్వాల్, మచ్చబొల్లారం డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. అనంతరం మచ్చ బొల్లారం పరిధిలో ఆరె కటిక సామాజిక వర్గం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో కల్వకుంట్ల తేజేశ్వరరావు, కన్నా రావులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని కులాలు వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆత్మగౌరవాల కోసం ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. దళితులు బీసీలు మైనార్టీ వర్గాలతోపాటు సమాజంలో అటవీ ప్రాంతంలో నివాసముండే వారికి కూడా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో కూడా లేవన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు బిఆర్ఎస్‌కు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఈవీఎంలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్



ఈవీఎంలను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్

**ఎల్‌బినగర్, నవంబరు 24 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి సంబంధించి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈవీఎంల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. ఎల్బీనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ ఆధ్వర్యంలో ఈవియంల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుండగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవీందర్‌కుమార్, ఏఆర్ఓలు అరుణకుమారి, దశరథ్, తహసిల్దార్ బి. సునీత, నోడల్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ ఐడిఎలో అక్రమ పార్కింగ్ దందా..!

## రూ.లక్షల్లో వ్యాపారం.. ప్రభుత్వ ఖజనాకు ఎగనామం



ఉప్పల్ మాద్రస్ వద్ద పారిశ్రామికవాడలో అక్రమంగా పార్కింగ్ దందా దృశ్యం

**ఉప్పల్, నవంబరు 24 ప్రభాతవార్త :** ఉప్పల్ పారిశ్రామికవాడలో ప్రభుత్వ అనుమతిలేకుండా యథేచ్ఛగా అక్రమ పార్కింగ్ దందా నడుస్తోంది. ప్రభుత్వానికి రూ.లక్షల్లో ఆదాయం ఎగనామంపెడుతూ కొందరు వ్యాపారులు రూ.కోట్లలో వ్యాపారం చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా నడుస్తున్న ఈ వ్యాపారం లో కొందరు బడా నేతలతోపాటు, ఐలా అధికారులు, పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ చౌరస్తాలో గత దశాబ్దాల క్రితంనుంచి పంజా బావివద్ద లారీల అడ్డా ఉండేది. అప్పట్లో రెవెన్యూఅధికారులు ఈ స్థలం ప్రభుత్వానికి చెందినది అని పేర్కొంటూ లారీ అడ్డాను అక్కడి నుంచి తొలగించారు. ప్రతిరోజు ఈ లారీ అడ్డాకు సుమారు 3వేల వరకు ఇసుక,ఇటుక,కంకర తదితర వాహనాలు వచ్చేవి. అయితే ఈ స్థలాన్ని అప్పటి రెవెన్యూ, పోలీస్ అధికారులు బలవంతంగా తొలగించడంతో వారు స్టేడియంవద్ద పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ స్థలం కూడా ప్రవేటు వ్యక్తులకు చెందినది కావడంతో ఈ స్థలంవద్ద కూడా పార్కింగ్ తొలగించారు. ఇదే క్రమంలో పారిశ్రామికవాడలో దివాళాతీసిన కంపెనీలకు చెందిన ఖాళీ స్థలాలు వృధాగా పడిఉన్నాయి. కంపెనీలు నడపకుండా ఖాళీగా స్థలాలు ఉంచుకుంటే నిబంధనల ప్రకారం ఐలాకు తిరిగిఅప్పగించాల్సి ఉంటుంది. అయితే స్థలాలు తీసుకున్న కంపెనీల నిర్వాహకులు వీటిలో అక్రమంగా పార్కింగ్ కోసం తమ స్థలాలను దారదత్తం చేశారు. ఉప్పల్ పారిశ్రామికవాడలో సుమారు 5వేల వరకు లారీలు నిత్యం వస్తున్నాయి. ఒక్కో లారీ నుంచి ప్రతి నెలా రూ.3 నుంచి 5 వేల వరకు నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. వీరి వద్ద నుంచి ప్రభుత్వానికి నయా పైసా ఆదాయం లేకున్నా వీరి పట్ల చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఉప్పల్‌నుంచి రామంతాపూర్‌కు వెళ్లే రహదారితోపాటు, జెర్సీ డైరీ ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో కూడా ఇదే విధమైన పార్కింగ్ దందా నడుస్తోంది. దీనిపై ఐలా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ వ్యాపారుల నుంచి దండుకుంటున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి.

**ఐలా అధికారుల అండతోనేనా..? :** ఉప్పల్ పారిశ్రామికవాడలో ఐలా అధికారుల అండలోనే ప్రభుత్వం తక్కువ రేటుకు ప్రైవేటు కంపెనీలకు ఇచ్చిన స్థలాల్లో పార్కింగ్ దందా చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. లారీలు రోడ్డుపై నిలుపకుండా చర్యలు తీసుకుంటున్నామని చెబుతూ లారీ యజమానులనుంచి వేలల్లో డబ్బులు వసూలు చేస్తూ, ప్రభుత్వ స్థలంలో ఉచితంగా పార్కింగ్‌సదుపాయం కల్పించే అవకాశమున్నా ప్రైవేటు వ్యాపారులకు పార్కింగ్ వ్యాపారం అప్పగించారు. దీనిపై గతంలోనే పలు ఫిర్యాదులు ఉన్నప్పటికి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

**అక్రమపార్కింగ్‌పై చర్యలు తీసుకుంటాం: ఐలా కమిషనర్...** ఉప్పల్ పారిశ్రామికవాడలో అక్రమ పార్కింగ్‌పై తగు చర్యలు తీసుకుంటామ ని ఐలా కమిషనర్ ఉమామహేశ్వర్ తెలిపారు. పారిశ్రామికవాడకు చెందిన కంపెనీలకు చెందిన స్థలాల్లో పార్కింగ్ చేసేందుకు వీలు లేదని, ఇటువంటి వాటిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జెర్సీ ఎదురుగా ఉన్న ఐడిఏ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు రూ.40వేలకు అద్దెకిచ్చినట్లు తెలిపారు. లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా ఉండేందుకు గతంలో ఇక్కడ పార్కింగ్ కల్పించారని, వీటిపై విచారణచేసి చర్యలు తీసుకుంటామన్నారు.